ప్రజాశక్తి
ఆదివారం 14 మే 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కాగితాల్లో రహదార్లు

సత్తెనపల్లి - రాజుపాలెం మధ్య పేరేచర్ల-కొండమోడు రహదారి

- పేరేచర్ల-కొండమోడుకు వీడని గ్రహణం
- విస్తరణకు నోచని ప్రధాన రహదార్లు
- పెండింగ్‌లోనే ఇన్నర్ రింగ్‌రోడ్డు మూడోదశ పనులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారుల విస్తరణ పనులు పదేళ్లుగా కాగితాల్లోనే కునారిల్లుతున్నాయి. పేరేచర్ల-కొండమోడు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కోసం 2013లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత టిడిపి ప్రభుత్వ హయాంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినా ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. అయినా 2018 నవంబరు 26న అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు రూ.780కోట్ల అంచనాలతో నాలుగులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇంతమొత్తం నిధులు ప్రభుత్వం భరించలేదని బివోటి పద్ధతిన టోల్ ఫీజు వసూలు చేసుకునేలా కాంట్రాక్టర్లుకు పనులు అప్పగించాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలోనే గతంలో పలు మార్లు టెండర్లు పిలిచారు. ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో ప్రభుత్వమే ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా నిర్మాణం చేపట్టేలా అంచనాలు తయారు చేసి అప్పటి సిఎం చంద్రబాబుతో శంకుస్థాపన చేశారు. కానీ ఆతరువాత మళ్లీ పాత విధానంలోనే బివోటి పద్ధతిలో టోల్‌ఫీజు వసూలుకు అనుమతిస్తూ టెండర్లు పిలవగా ఇప్పటి వరకూ ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో ఈ పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆ తరువాత అధికారంలోకి వైసిపి ప్రభుత్వం

2లో



పేరేచర్ల-కొండమోడు రోడ్డు విస్తరణకు సిఎంగా శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రబాబునాయుడు (ఫైల్)

ఒకరిపై పీడీ చట్టం

2లో

- రాజమండ్రి జైలుకు నిందితుని తరలింపు
- శాంతిభద్రతల విషయంలో రాజీపడబోమన్న గుంటూరు ఎస్పీ

అక్రమ బదిలీపై ఎట్టకేలకు వేటు

- గుంటూరు ఎంఇఒ, పల్నాడు సూపరింటెండెంట్ సస్పెన్షన్
- ఏడాది పాటు తొక్కిపెట్టిన వైనం - ఆనాడే చెప్పిన ప్రజాశక్తి

ప్రజాశక్తి - గుంటూరు

ఉపాధ్యాయినిని డిఇఒ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించటమే కాకుండా, పై అధికారుల ఉత్తర్వుల లేకుండా నగరంలోని వేరొక పాఠశాలలో నియమించటంపై విద్యాశాఖలో కీలక అధికారులపై వేటు పడింది. గుంటూరు ఎంఇఒ ఖుద్దూస్, ప్రస్తుత పల్నాడు డిఇఒ ఆఫీసు సూపరింటెండెంట్, గతంలో గుంటూరు డిఇఒ సిసిగా పనిచేసిన నరసింహారావు సస్పెండ్ అయ్యారు. పిడుగురాళ్ల మండలంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ నాగరాజకుమారిని డిఇఒ కార్యాలయంలో ఎపిఒగా నియమించారు. ఆ తర్వాత 2021 అక్టోబర్‌లో అమెను తాడికొండ ఎఎ ఎంపిపి పాఠశాలకు బదిలీ చేశారు. ఈ

2లో

సత్కారం పొందిన విద్యార్థులతో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ఉన్నత లక్ష్యాలతో ఉత్తమ స్థానం

- పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్
- 10లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ

8 లో

గుంటూరులోని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో కేకును కట్ చేసి పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మస్తాన్‌వలికి పెడుతున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ నేతల సంబరాలు

కర్నాటకలో బిజెపిపై కాంగ్రెస్ భారీ గెలుపు - జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవాలు

5 లో

తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్ద రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

అమరావతిలో రెండోరోజూ ఉద్రిక్తత

- తుళ్లూరులో రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు
- జడ శ్రావణ్‌కుమార్ సహా పలువురు అరెస్టు

వార్త మెయిన్‌లో

దొండపాడులో రైతుల టెంట్‌ను తొలగిస్తున్న పోలీసులు

జిజిహెచ్ లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ఎన్సస్కోపిక్ అంపులెక్టమీ అనే అరుదైన శస్త్రచికిత్స ను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు విజయవంతం చేశారు. విజయవాడ రామాలయం నగర్ కు చెందిన మత్తాడ దాసు (55) ఈ నెల అయిదో తేదీన న పచ్చ కామెర్ల వ్యాధి తో గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓ పి కి వచ్చారు. ఆ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కవిత, సహాయ ఆచార్యులు డాక్టర్ నాగూర్ బాషా పేషంట్ ను వైద్య పరీక్షలు చేశారు. పసరతిత్తి నాళం, పాంక్రీజ్ నాళం కలిసే చోట చిన్న గడ్డ ఎండోస్కోపి ద్వారా బయాప్సి తీశారు.ఈ పరీక్షలో రోగికి తుది దశలో క్యాన్సర్ ఉందని నిర్ధారించారు. ఇందుకోసం ఎండోస్కోపిక్ అంపులెక్టమీ చేయాలని నిర్ణయించి ఈ నెల పదో తేదీన ఎండో స్కోపి ద్వారా పేషంట్ కు శస్త్ర చికిత్స చేశారు. పేషంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటం తో శనివారం డిశ్చార్జ్ చేశారు. తుది దశలో ఉన్న క్యాన్సర్ గడ్డను ఎండోస్కోపి ద్వారా సర్జరీ చేసి పేషంట్‌ను కాపాడామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. వైద్య బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్ శివరామ కృష్ణ, డాక్టర్ అనిల్ కుమార్, పీజీ వైద్యులు, మత్తు వైద్యులు డాక్టర్ శివరాం, పోలయ్య, విష్ణు మహేష్ పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలుడు హత్య- బంధువుల ఆరోపణ

ప్రజాశక్తి- తాడేపల్లి

విజయవాడ ఇజ్రాయిల్ పేటకు చెందిన యశ్వంత్ (15) శుక్రవారం తన స్నేహితులతో కలసి వెళ్లి అదృశ్యమవడం,. ఆపై హత్యకు గురైనట్లు అతని బంధువులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం స్నేహితులతో కలిసి వారధి క్రింద కృష్ణానదిలో ఈతకు వెళ్లిన యశ్వంత్‌కు స్నేహితులకు మధ్య వాగ్వాదం జరిగి హత్య చేశారని మృతుడి తల్లిదండ్రులు, బంధువుల ఆరోపించారు. ఈ మేరకు తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యశ్వంత్ బంధువులను, స్నేహితులను తాడేపల్లి పోలీసులు విచారణ చేస్తున్నారు.

జూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో ఒలింపిక్ రన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అక్టోబరు 24 నుంచి నవంబరు 24 వరకు గోవాలో నిర్వహించే జాతీయ క్రీడలకు ఎంపికైన ఆటలు, క్రీడలకు కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఏపీఓఏ) అధ్యక్షుడు ఆర్‌కే పురుషోత్తం తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్). ఇందుకోసం సంబంధిత గేమ్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలు, సాప్ అధికారులతో ఏపీఓఏ సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు. శనివారం విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్‌లో ఏపీఓఏ ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ ప్రత్యేక సమావేశంలో జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడలు, క్రీడలకు సంబంధించి కోచింగ్ క్యాంపులు నిర్వహించడం, జూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో ఒలింపిక్ రన్ నిర్వహించడంపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏపీఓఏ అధ్యక్షుడు ఆర్కే పురుషోత్తం ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో తీర్మానాలను మీడియాకు వెల్లడించారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐ. ఓ. ఏ) వెబ్‌సైట్ ప్రకారం, శాప్ తన అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వడానికి సమ్మతించిం దన్నారు. ఎపిఒఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నాదెళ్ల బ్రహ్మాజీరావు, కోశాధికారి రామం శ్రీనివాస్, కబడ్డీ జాతీయ కోచ్ పద్మజా బాల పాల్గొన్నారు.

ఒకరిపై పీడీ చట్టం

- రాజమండ్రి జైలుకు తరలింపు
- శాంతిభద్రతల విషయంలో రాజీపడబోం: ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గంజాయి, మాదకద్రవ్యాలు విక్రయం కేసులో గుంటూరు సంజీవయ్య నగర్ చెందిన మైలా శివ వెంకట కిషోర్‌పై పీడీ చట్టం అమలు చేసినట్టు జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. నిందితుణ్ణి శనివారం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్టు తెలిపారు. జిల్లాలో చట్టా వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై పీడీ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి మత్తు పదార్ధాలు విక్రయించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మైలా శివ వెంకట కిషోర్ అలియాస్ కుక్కల శివ గంజాయి అమ్మకం కేసులలో నిందితుడుగా ఉన్నారు. మైలా శివ వెంకట కిషోర్ 8 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని తెలిపారు. ఎన్ని విధాలుగా కౌన్సెలింగ్ ఇచ్చిన అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పీడీ చట్టం ప్రయోగించవలసి వచ్చిందన్నారు. మారణాయుధాలతో మహిళలపై దాడి చేయడం, అత్యాచారం తదితర నేరాలకుపాల్పడటంతో పీడీ చట్టం ఉపయోగించినట్టు తెలిపారు. జిల్లాలో చట్టా వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే మరి కొందరిపై ప్రత్యేక నిఘా వుంచి శాంతిభద్రతలను అదుపు చేస్తున్నామన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తున్నట్లు చెప్పారు.

అక్రమ బదిలీపై ఎట్టకేలకు వేటు

(మొదటి పేజీ తరువాయి)

నియామకం నిబంధనలకు విరుద్ధం. సదరు ఉపాధ్యాయురాలు మొదట పనిచేసిన పిడుగురాళ్ల స్కూల్ హెచ్‌ఆర్‌ఏ కేటగిరీ 3 కిందకు వస్తుంది. తాడికొండ కేటగిరీ 1 కిందకి వస్తుంది. ఒక ఉపాధాయురాలిని బదిలీ చేయాల్సి వస్తే అదే హెచ్‌ఆర్‌ఏ కేటగిరీ ఉన్న పాఠశాలకే బదిలీ చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే సదరు ఉపాధ్యాయురాలు తాడికొండ పాఠశాలలో చేరకపోగా, కనీసం అక్కడి ఎంఇఒకు కూడా రిపోర్ట్ చేయలేదని తెలిసింది. ఆరు నెలల తర్వాత హటాత్తుగా గుంటూరు, అన్నపూర్ణ నగర్‌లోని ఎఎన్ ఎంపిపి పాఠశాలకు వెళ్లి రిపోర్ట్ చేశారు. ఈ బదిలీల్లో ఎక్కడా జిల్లా అధికారుల ఉత్తర్వులు లేకపోవటం గమనార్హం. ఉత్తర్వులు లేకున్నా, జిల్లా అధికారుల ఉత్తర్వుల లేకపోయినా గుంటూరు ఎంఇఒ ఆమెను పాఠశాలలో చేర్చుకోవాలని పాఠశాల హెచ్‌ఎంను ఆదేశించారని, అంతేకాకుండా మెడికల్ లీవు కూడా మంజూరు చేశారని అధికారుల విచారణలో తేలింది. ఈ విషయం బయటికి పొక్కటంతో అప్పటికప్పుడు డిఇఒ సంతకాలు ఫోర్జరీ చేసి, ఉత్తర్వులు సృష్టించారనే ఆరోపణలూ వచ్చాయి. సదరు ఉపాధ్యాయురాలి డెప్యుటేషన్ ప్రక్రియ మొత్తం అక్రమమని ప్రజాశక్తిలో ఏడాది క్రితమే కథనం ప్రచురితమైంది. స్పందించిన పాఠశాల విద్య కమిషనర్ వెంటనే విచారణకు ఆదేశించారు. పాఠశాల విద్య ఆర్‌జెడి, గుంటూరు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, నివేదిక ఇచ్చారు. అయితే సంబంధిత అధికారులు కొందరు ఉన్నతాధికారుల్ని ఆశ్రయించి, చర్యలు తీసుకోకుండా తొక్కిపెట్టారని పెద్ద ఎత్తున ఆరోపణులు వచ్చాయి. ఈ క్రమంలో సదరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే తేల్చి ప్రస్తుతం సస్పెండ్ చేశారు. కోర్టు కేసులపై స్పందించకపోవటం, ఎయిడెడ్ యాజమాన్యాల ఫిర్యాదులు తదితర అంశాలకు సంబంధించి ఎంఇఒపై ఫిర్యాదులు ఉన్నాయి. ప్రస్తుతం చర్యలు ప్రారంభమైనందున ఈ విషయంలో హస్తం ఉన్న మరికొందరిపైనా తర్వాత చర్యలుంటాయని తెలుస్తోంది. అప్పటి డిఇఒ, ఏడీలకు కూడా ఇందులో భాగం ఉందనే ఆరోపణలున్నాయి. కీలక అధికారులపై వేటు వేయటంతో విద్యాశాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది.

కాగితాల్లో రహదార్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈరహదారిని జాతీయ రహదారుల పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రతిపాదించింది. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఈ రహదారిని 2020లో స్వీకరించింది. కానీ ఇంత వరకు రహదారి విస్తరణ పనులు ప్రారంభం కాలేదు. విస్తరణ పనుల చేపట్టేందుకు జాతీయ రహదారుల సంస్థకు కేంద్రప్రభుత్వం అనుమతిచ్చినా భూ సేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉండటం వల్ల పనులు చేపట్టలేదని అధికారులు చెబుతున్నారు. గుంటూరు నుంచి హైదరాబాద్, మాచర్ల తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు పేరేచర్ల, కొండమోడు మధ్య ఉన్న ఇరుకురహదారి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కానీ పదేళ్లుగా ఏళ్లుగా ప్రజల ఇబ్బందిని చూస్తున్నా ప్రభుత్వం సీరియస్‌గా పట్టించుకోవడంలేదన్న విమర్శలు ఉన్నాయి. గుంటూరు నగరంలో మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. గుంటూరు ఆటో నగర్ నుంచి నల్లపాడు-చిలకలూరిపేట జాతీయ రహదారికి అనుసంధానం చేసే నాలుగు లైన్ల రహదారి మూడో దశ పనులు పదేళ్లుగా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఆటోనగర్ నుంచి జెకెసి కళాశాల వరకు రెండు దశల పనులను 2013లో అప్పటి ప్రభుత్వం పూర్తి చేసింది. అప్పటి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ రహదారికి ప్రారంభోత్సవం చేశారు. అడవితక్కెళ్లపాడు నుంచి పలకలూరు వరకూ చేపట్టాల్సిన మూడోదశ పనులపై పదేళ్లుగా అదిగో..ఇదిగో అని అధికారులు పలుమార్లు అంచనాలు రూపొందించినా ఇప్పటి వరకూ చేపట్టలేదు. అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే కూడా ఎనిమిదేళ్లుగా కార్యరూపం దాల్చలేదు. పలుమార్లు ఎలైన్‌మెంట్స్ మార్చినా కొలిక్కిరాలేదు. గుంటూరు జిల్లాలో పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా ప్రధాన రహదారుల విస్తరణ పనులు కూడా ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. గుంటూరు-తెనాలి, గుంటూరు-రేపల్లె వయా పొన్నూరు, గుంటూరు-పర్చూరు, సత్తెనపల్లి-అమరావతి, రేపల్లె-తెనాలి తదితర రహదారులను విస్తరించాలని ప్రతిపాదించారు. సింగిల్ రోడ్డును డబల్ రోడ్డుగా, డబల్ రోడ్డును 10 మీటర్ల రోడ్డుగా, ప్రధాన రహదారులను రెండు వరసల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ మేరకు జిల్లాలో దాదాపు 500 కిలో మీటర్ల మేరకు రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు చేయగా ఇందుకు సంబంధించి నిధులు రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. గతంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల కొత్తపనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.

జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - హెల్త్ యూనవర్సిటీ

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమానికి శనివారం నగరంలోని లయోలా కళాశాలలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆ శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. శనివారం విజయవాడలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో రెండురోజులపాటు జరిగే ఉచిత వైద్య శిబిరంలో తొలిరోజు 1,120 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయిం చుకున్నారన్నారు. ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, విడదల రజిని,ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో హరీంద్ర ప్రసాద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సేవలందించిన ఆరోగ్యశ్రీ సిబ్బందికి, 22 ఆస్పత్రుల యాజమాన్యాలకు, వారి సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తొలిరోజు వైద్య పరీక్షలు చేయించుకున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల రిపోర్టులు వెలువడిన అనంతరం ఆదివారం ఉదయం 7 గంటల నుండి వైద్యులతో కన్సల్టేషన్ ఉంటుందన్నారు. నిరంత రాయంగా ఉదయం 7 నుండి సాయంత్రం 6 వరకు వైద్య సేవలు అందించిన పిన్నమనేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, స్మైల్ హాస్పిటల్, శంకర నేత్ర చికిత్సాలయ, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్, అన్ను ఆర్థో అండ్ ఇఎన్‌టి, ఆంధ్రా హాస్పిటల్స్, సెంటిని హాస్పిటల్, కామినేని, కేపిటల్ హాస్పిటల్, ఆపిల్ డెంటల్ కేర్, పార్థ డెంటల్ కేర్, ఉషా కార్డియాక్ సెంటర్, అమెరిక్ ఆంకాలజీ ఇన్ స్టిట్యూట్, ఇండో బ్రిటీష్ హాస్పిటల్, హెచ్‌సీజీ క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్, గ్లోబల్ ఎంటర్ ప్రైసెస్ హార్ట్ కేర్ సెంటర్, సన్ రైజ్ హాస్పిటల్, స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ అను హాస్పిటల్, శ్రీధర్ డెంటల్ హాస్పిటల్, మణిపాల్, గ్రేస్ హా క్యాన్సర్ మొబైల్ కేర్ యూనిట్స్ హాస్పిటల్ల యాజమాన్యాలకు విజయ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరంలో బిపి పరీక్ష చేయించుకుంటున్న మంత్రి విడుదల రజని

మోదీ ప్రభుత్వంలో మహిళా రెజ్లర్లకు రక్షణ కరువు

బిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బేటీ బాచావో.. బేటీ పడావో అన్న మోదీ బెటీలను ఎందుకు రక్షించడంలేదో చెప్పాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి, ఏపీ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచాదర్ల దుర్గాంబ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న మహిళా రెజ్లర్ల ఉద్యమానికి మద్దతుగా మహిళా సమాఖ్య, ఐద్వా, పీఓడబ్ల్యూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత వద్ద నిరసన కార్యక్రమంతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి, మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి దుర్గాంబ మాట్లాడుతూ దేశానికి ఎన్నో పతకాలను సాధించి, గౌరవాన్ని పెంచిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నాలుగు నెలల నుంచి మహిళా రెజ్లర్లు ఢిల్లీలో శాంతియుతంగా పోరాటం సాగిస్తున్నప్పటికి కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో బేటీలను (అడబిడ్డలను) చంపడం తప్ప వారికి రక్షణ లేదన్నారు. దేశానికి ఎన్నో కీర్తి ప్రతిష్టల్ని తీసుకొచ్చిన రెజ్లర్లు ఇలా రోడ్డు పైకి రావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పీ.రాణి, నగర కమిటీ నాయకురాలు రమణమ్మ, స్వప్న, పిఓడబ్ల్యూ నాయకురాలు పద్మ, దుర్గ, సీఎంఎస్ నాయరాలు రాధ, మంజిరి, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, పీడీఎస్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

33 శాతం కన్నా ఎక్కువ
దెబ్బతిన్న పంటల జాబితా ఇవ్వాలి

వడ్లమూడిలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జిసబ్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వడ్లమూడిలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను తెనాలి ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ శనివారం పరిశీలించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, జొన్న, మిరప, పసుపు పంటల నష్టం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బ తిన్న మొక్కజొన్న, జొన్న పంటల జాబితా వెంటనే ఇవ్వాలని రైతు భరోసా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. మొక్కజొన్న జొన్న పంట ఉత్పత్తులు దెబ్బతిన్న రైతుల జాబితా కూడా వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. మొక్కజొన్న పంట కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలను ఈ నెల 20వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు.

ఈ నెల 16వ తేదీ లోపు అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట వివ రాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత గ్రామ స్థాయిలో రైతు భరోసా సిబ్బంది ద్వారా సోషల్ ఆడిట్ జరిపి తుది జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు లోపు వ్యవసాయ ఉన్నత అధికారులకు అందించడం జరుగుతుందని పంట నష్టం క్షేత్ర స్థాయి మండల వ్యవసాయ శాఖాధికారి బి.శ్రీనివాస నాయక్ చెప్పారు. రైతు భరోసా, పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితా కూడా సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించి అర్హులైన అందరూ రైతులని చేర్చాలని తెలియజేశారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధుడి మృతి

ప్రజాశక్తి - వినుకొండ

గుర్తుతెలియని వృద్ధుడు రైలు కింద పడి మృతి చెందిన సంఘటన శనివారం వినుకొండ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. తిరుపతి నుండి గుంటూరు వెళుతున్న 17262 నెంబర్ గల ట్రైన్ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి చెందినట్లు ట్రాక్‌మేన్ సమాచారం ఇచ్చినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు 60 సంవత్సరాలు, ఒంటిపై ఎర్రని రంగు టీ షర్టు, కాఫీ కలర్ నైట్ ప్యాంటు ధరించి ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి సంబంధించిన వివ రాలు తెలిసినవారు నరసరావుపేట రైల్వే ఎస్సై జి ఆర్పి సుబ్బారావు 9948525386 నెంబరుకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

రైతు భరోసా కేంద్రంలో దొంగలు హల్ సెల్

ప్రజాశక్తి- నూజెండ్ల

మండలంలోని పుచ్చ నూతల పంచాయతి పరిధి లోని రైతు భరోసా కేంద్రం లో శుక్రవారం రాత్రి దొం గలు తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించిన దొంగలు లోపల ఉన్న ట్యాబులు లను దొంగిలించారు పక్కనే ఉన్న కంప్యూటర్ ను దొంగిలించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది పక్కనే ఉన్న గ్రామ సచివాలయం తాళాలు కూడా పగల గొట్టారు. శనివారం ఉదయం గమనించిన వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మధ్యప్రదేశ్ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-మంగళగిరి

ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకువచ్చి రాష్ట్రంలో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళగిరి ఎస్ఈబి అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి (180 ఎంఎల్) ఆఫీసర్ చాయిస్ బ్రాండ్ 432 బాటిల్స్ ను శని వారం స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ మద్యం తీసు కుని వచ్చినట్లు సమాచారం రావడంతో మంగళగిరి ఎస్ఈబి మారయ్య బాబు ఆధ్వర్యంలో బృందం నిఘా ఏర్పా టు చేసింది. తెలంగాణకు చెందిన ధరావత్ శ్రీకాంత్, మం గళగిరి పట్టణానికి చెందిన తెనాలి విజయ్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మల్లిఖార్జున్, సిబ్బంది పద్మజ, హనుమంతు, శ్రీనివాసరావు, నాగరాజు, రమేష్ లు ఈ దాడిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తమకు సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.

విజ్ఞాన సముపార్జనకు మ్యాజిక్ శిక్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి

పిల్లల విజ్ఞాన సమపార్జనకు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో కుంచనపల్లి అరవింద హైస్కూల్లో నిర్వహిస్తున్న మ్యాజిక్ శిక్షణ తోడ్పడుతుందని బాలోత్సవం ఉపాధ్యక్షులు, ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు తెలిపారు. గత పది రోజు లుగా జరుగుతున్న మ్యాజిక్ శిక్షణా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ నేర్చుకోవడం వల్ల పిల్లల్లో మేధోశక్తి పెరుగుతుందని చెప్పారు. బాలబాలికల్లో ఉన్న సృజనను, జ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు ఎంటిఎంసి బాలోత్సవం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ నెల 18వ తేదీ విజయవాడ ఎంబివికెలో ప్రదర్శనకు పిల్లలందరూ సమాయత్తం కావాలని కోరారు. తమ హావభావాల ద్వారా ఇక్కడ నేర్చుకున్న మ్యాజిక్‌ను ప్రదర్శించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. మ్యాజిక్ రంగంలో ప్రపంచ రికార్డు సృష్టించిన క్రాంతికార్ మాట్లాడుతూ నన్నపనేని నాగేశ్వరరావుతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పిల్లలందరూ మ్యాజిక్ నేర్చుకోవడంలో హుషారుగా ఉన్నారని చెప్పారు. పిల్లలు నేర్చుకున్న వాటిని మూడు రోజుల పాటు గ్రూపులుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తన చేతిలో కలర్‌ఫుల్ కార్డును ఉంచుకుని అందులో ఉన్న పూలబుట్ట 123 జూం అనగానే మరో పూలబుట్టగా మారే మ్యాజిక్‌ను శనివారం చేసి చూపించారు. తెల్లకాగితాలను రెండు వేల నోట్లుగా మారే మ్యాజిక్‌ను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కెఎల్‌యులో ముగిసిన వర్క్‌షాపులు

ప్రజాశక్తి-తాడేపల్లిరూరల్

వ్యాక్సినాలజీలో అభివృద్ధి చెందుతున్న సాంప్ర దాయాలు, అధునాతన పద్ధతులపై వర్క్‌షాప్, సిం పోజియం విజయవంతంగా ముగిసినట్లు ఈవెంట్ కన్వీనర్, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ అండ్ ఇన్నో వేషన్ ఆఫ్ స్ట్రక్చరల్ బయాలజీ విభాగాధిపతి బుర్రా వివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఇటీవల సిలికో మల్టీ-ఎపిటోప్ ఆధారిత పెప్టైడ్ వ్యాక్సిన్ డిజైన్‌పై సిం పోజియంతో పాటు రెండు రోజుల ప్రయోగాత్మక వర్క్ షాప్‌ను నిర్వ హించామన్నారు. వ్యాధులు (సిఎఆర్ఐ ఎస్‌బిడి) పైన విస్తృత స్థాయిలో చర్చించి నట్లు తెలిపారు. కన్వర్జెన్స్ ఆఫ్ బయో, ఐటి- టెక్నాలజీస్ మెరుగైన మానవ ఆరో గ్యం కోసం అడ్వాన్స్ మెంట్స్ - టువర్డ్స్ ప్రెసిషన్ వ్యాక్సినాలజీ” అనే థీమ్‌తో జరిగిన సింపోజియమ్‌కు ఆహ్వానిత వక్తలు హాజ రయ్యారు. ఈ కార్యక్రమం లో ప్రో ఛాన్సలర్ డాక్టర్ కె ఎస్ జగన్నాథ రావు, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ బి. జయకుమార్ సింగ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చక్రవర్తి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. గిరిధర్ కె. దేశ వ్యాప్తంగా అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్-గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ లు పాల్గొన్నారు. కెఎల్ విశ్వవిద్యాలయం లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ కార్యశాలను నిర్వహించినట్లు గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బివి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ భరత్, ఎన్ సూర్యవంశీలు ఆధునిక గణితంలో టెక్నాలజీ అనుసంధా నం గురించి, పేటెంట్ హక్కులు ఎలా పొం దాలి తాము రూపొందించిన పత్రాలను ఇతరులు తస్కరించకుండా ఏవిధంగా కాపాడుకోవాలి అనే అంశాలను వివరించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ

పజాశక్తి-పెదనందిపాడు : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుని టీజే మేరీ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకుమాను నందు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన జూపూడి నిర్మిత(559), అద్దంకి నాగ సాయి(557), అడపాల శివశంకర్ (512), గుంటి ప్రియేశ్వర్ని (511)విద్యార్థులను సన్మానించారు. కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 600 మార్కులు గాను 559 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాకుమాను మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జూపూడి నిర్మితను, ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యా యులు అభినం దించారు.

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
M.V.O.P. No.: **1892** of **2022**
Between:
Paradaparapu Venkataramana and others
...Petitioners
AND
A P S R T C and others
...Respondents
To, Respondent No.3
J .Chandra Reddy, S/o Basivi Reddy, age : 42 Years, Occ. Driver, R/o: 2-51, Kollipara Village, Guntur District - 522 304.
Please take notice that the Petitioners had filed the above Case for grant of Compensation for the death of P. Srinivasa Rao in Motor Vehicle Accident which occurred on 01-06-2022 under the limits of P.S. Tenali Rural.
The above case is posted to **30-06-2023** at **10-30** AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in Person or through an Advocate, else the Case will be decided Exparte.
(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D.VENKAT RAMANA
Advocates for the Petitioners
Flat No. 212, Jamuna Towers,
Opp:Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036
Cell: 9848052455,9848051707

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO: 107/2022
యునియన్ బ్యాంట్ ఆఫ్ ఇండియా, పొన్నూరు..
రిప్రజెంటే టై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ....వాది
ఎదిరి
సాంబశివ మహిళా పొదుపు సంఘం పొన్నూరు @ 14 అదర్స్ .... ప్రతివాదులు
టు.
8వ ప్రతివాది.
శ్రీ చుండి సోనియా W/o కోటేశ్వరరావు, వయస్సు 26 ,బిజినెస్, డోర్ నెం. 5-7 కొండమూది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
11వ ప్రతివాది
శ్రీ తాడిశెట్టి మార్గమ్మ W/o క్రీస్తుదాసు, వయస్సు 47, బిజినెస్: డోర్ నెం.20-14-7, ఓల్డ్ సొన్నూరు నియర్ మిల్క్ బూత్ పొన్నూరు మండల,గుంటూరు జిల్లా.
12వ ప్రతివాది
తురక నాగమణి W/o దుర్గారావు, వయస్సు 32, బిజినెస్ డోర్ నెం 5-12-31, 7వ వార్డు, అయ్యప్పనగర్, పొన్నూరు టౌన్, మండలం, గుంటూరు జిల్లా.
పై నెంబరున, పై కోర్టులో వాది మీ పై దావా దాఖలు చేసుకొనగా, మీరు దావా సమను తీసుకొనక జాప్యం చేయుచున్నందున శ్రీ కోర్టువారు బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు ఉత్తర్వు జారీచేసి మీరు హాజరు అగుటకు ది.17-05-2023 వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం. 10.30 ని?లకు మీరు స దరు కోర్టువారి యెదుట హాజరై స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలు పుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి, నిర్ణయించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : **17-5-2023.**
పి.జయరాజు,
వాది తరఫున న్యాయవాది, పొన్నూరు,
పొన్నూరు మండలం,గుంటూరు జిల్లా.
Ph:9849544793.

పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ఆటవీ భూముల సాగుదార్లకు పట్టాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

అటవీ భూములను సాగు చేస్తున్న ఐదు కుటుంబాలకు పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం అందించారు. రొంపిచర్ల మండలం కొత్తపల్లి, చాకలికుంట తండాలకు చెందిన ఎస్టీలు 25 ఏళ్లుగా కొంత అటవీ భూమిని బాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. పట్టాల కోసం అధికారుల చుట్టూ తిరిగి ఫలితం లేకపోవడంతో ఇటీవలే తనను సంప్రదించారని, దీనిపై జిల్లా అధికారులతో మాట్లాడి 5 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రెండెకరాల చొప్పున 10 ఎకరాలకు పట్టాలను ఇచ్చామని ఎమ్మెల్యే వివరించారు. ఏళ్ల తరబడి అటవీ భూములను సాగు చేసుకుని జీవిస్తున్న మిగిలిన కొద్ది కుటుంబాలకూ పట్టాలు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి వరలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నీలిమ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాటర్ గ్రిడ్ టెండర్లూ పూర్తి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల

కృష్ణా నది నీటిని 21 మండలాల ప్రజలకు అందించేందుకు రూ.12 కోట్లతో చేపట్టే వాటర్ గ్రిడ్ పథకం పనులకు టెండర్లు కూడా పూర్తయ్యాయని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఏ గ్రామాల్లో ఎక్కడెక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టాలనే దానిపై సర్వే జరుగుతుందని చెప్పారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు రెంటచింతలకు శనివారం వచ్చిన ఆయన మాట్లాడుతూ విజయపురిసౌత్ నుంచి ఈ పథకం అమలు ప్రారంభం అవుతుందని చెప్పారు. జలజీవన్ మిషన్ మొదటి విడత కింద రెంటచింతల మండలం పాలువాయి, పాల్వాయి గేటు, పసర్లపాడు, మల్లవరం గ్రామాల్లో 2050 గృహాల్లో తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, ఇంకా ఈ గ్రామాల్లో మిగిలిన గృహాలకు రెండో దశలో కనెక్షన్లు ఇస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి డి.చౌడేశ్వరి, నాయకులు ఎ.ప్రతాప్‌రెడ్డి, ఎ.ఇన్నారెడ్డి, ఎం.ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న ఎమ్‌డి షకీలాబేగం

ముగిసిన ఇంగ్లీష్ వేసవి శిక్షణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి ఇంగ్లీస్ మీడియం శిక్షణ శనివారం ముగిసింది. డివైఎఫ్‌ఐ, విద్యావనం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి షకీలాబేగం హాజరై విద్యార్థులకు పలు అంశాలను వివరించి సూచనలు చేశారు. సైన్స్ ప్రాధాన్యాన్ని వివరించారు. పుస్తక పఠనాన్ని అందరూ అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో మెలుగుతూ చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్.శ్రీనివాసరావు, ఎన్.అనంతలక్ష్మి, జి.కోటేశ్వరరావు, ఎన్.శివరామకష్ణయ్య, జి.వెంకటలక్ష్మి, ఆర్.సురేష్, కె.రామోజీ, సిహెచ్ రంగారావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న లక్ష్మీశ్వరరెడ్డి తదితరులు

200 రోజుల పని, రూ.600 కూలివ్వాలి

ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం - 22న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - రొంపిచర్ల

ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో సంతగుడిపాడు, తుంగపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను నాయకులు శనివారం సందర్శించి కూలీల సమస్యల గురించి వాకబు చేశారు. అనంతరం లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నీర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని అన్నారు. ఈ చట్టాన్ని మరింత పటిష్టవంతం చేయాలని, ఏడాదికి 200 పని దినాలతోపాటు కనీస కూలి రూ.600 పెంచాలని కోరారు. కూలీలకు ఇబ్బంది కరంగా మారిన ఎన్‌ఎంఎంఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఈ నెల 22న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి బి.బాలకోటయ్య, నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు, పి.రామిరెడ్డి పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చుని కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్మికులు, నాయకులు

సోమవారం సచివాలయం ముట్టడి

శిబిరంలో కరపత్రాలను ఆవిష్కరించిన పంచాయతీ కార్మికులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమకు రావాల్సిన పెండింగ్ జీతాల కోసం మండలంలోని తుమ్మలచెరువు పంచాయతీ కార్మికులు రిలేదీక్షలను కొనసాగిస్తున్నారు. 9వ రోజైన శనివారం దీక్షా శిబిరంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామం అంతటినీ శుభ్రంగా ఉంచే కార్మికులు అర్ధాకలితో బతకాల్సి వస్తోందని చెప్పారు. ఈ సమస్యను ప్రజలకూ తెలిసేలా గ్రామంలోని అందరికీ ఈ కరపత్రాన్ని చేరుస్తామని చెప్పారు. సచివాలయాన్ని సోమవారం ముట్టడిస్తామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టి.సలోమాను, జి.సుందరరావు, బి.రాజేష్, బి.సుందరరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 262 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 262 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయమూర్తి ఎన్.శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 11 సివిల్ ధావాలు, 5 ఈపీలు, 61 క్రిమినల్ కేసులు, 8 చెక్కు బౌన్స్ కేసులు. 4 భరణం కేసులు, 167 ఎస్టీసీలు, 6 ప్రీలిటికేషన్ కేసులు పరిషారమయ్యాయి. వీటివిలువ రూ.60,28,254గా అధికారులు తెలిపారు.

బాణసంచా, మిఠాయిలతో కాంగ్రెస్ సంబరాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. శనివారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించిచారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. సుధాకర్ మాట్లాడుతూ మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు నడిపే మోడీకి, ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగానికి లోబడి నడుచుకునే రాహుల్‌గాంధీకి మధ్య యుద్ధం ఈ ఎన్నికలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు వచ్చిన విశేష స్పందనను ఓట్లుగా మలచడంలో మూల స్తంభాలుగా సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్ పోరాడి గెలిచారని అభినందనలు తెలిపారు. నాయకులు బాష, కృష్ణ, స్వర్ణ శ్రీను, పూర్ణచంద్రరావు, ఇమ్మానుయేల్, రవికిషోర్, ప్రవీణ్, భరత్, దేవానంద్, కాల్విన్, రమేష్, ప్రేమ్ పాల్గొన్నారు.

మిఠాయిలు పంపిణీ చేస్తున్న అలెగ్జాండర్ సుధాకర్

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలం కేంద్రమైన ముప్పాళ్లలోని రైతు భరోసా కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను గ్రామంలోనే విక్రయించుకునే వీలుందని, రైతు భరోసా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి రైతుకూ ఇక్కడ తమ పంట అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఏవో అరుణ, శైలజ, పావని, వైసిపి నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, ఎస్.గోపాలరావు పాల్గొన్నారు.

హిమబిందు, రూపాంజలికి కలెక్టర్ సత్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను తమ విద్యార్థులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం సత్కరించారని పట్టణ పరిధిలోని పసుమర్రులో ఉన్న శ్రీ మద్ది కామయ్య జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం షేక్ మహమ్మద్ యాసీన్ శనివారం తెలిపారు. తన్నీరు హిమబిందు 574 మార్కులు, పెట్లూరి రుపాంజలి 569 మార్కులు సాధించడం ద్వారా సత్కారం పొందారని చెప్పారు.

మట్టితో బొమ్మల తయారీపై పిల్లలకు శిక్షణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని లూథరన్ హైస్కూలులో యడ్లపాడు అభివృద్ధి కమిటీ నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం మట్టితోబొమ్మల తయారీని నేర్పించారు. విద్యార్థులకు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు లంక లక్ష్మణరావు శిక్షణిచ్చారు. పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని పెంచడానికి, నూతన ఆలోచనలు చేయటానికి ఇవి ఎంతో దోహదం చేస్తాయని పిఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు ఎన్.కాళిదాసు, శిబిరం నిర్వాహకులు కేత రామబ్రహ్మం అన్నారు. వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించటంతో పాటు వారి మానసిక పరిపక్వత పెంచుతుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని శిబిరాలకు పంపించి వారిని ప్రోత్సహించాలని కోరారు. 200 మంది విద్యార్థులకు దాదాపు 5 గంటలపాటు సాగిన శిక్షణలో ఎ.వంశి, ఆర్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మీరావలి, సీతారామయ్య, నాగేశ్వరరావు, రమాదేవి పాల్గొన్నారు.

బొమ్మలను తయారు చేసే విధానాన్ని వివరిస్తున్న ఉపాధ్యాయులు

దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించాలి : సిపిఎం

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-మంగళగిరి

దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించడానికి సిపిఎం కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ, రూరల్ కమిటీ విస్తృత సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు ఎం పకీరయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రామారావు మాట్లాడుతూ బీజేపీ ప్రతి చిన్న విషయాన్ని అడ్డుపెట్టుకొని మతతత్వాన్ని రెచ్చగొడతానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. బిజెపి వలన దేశానికి ప్రమాదమని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బిజెపి చెప్పిన విధానాలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని విమర్శించారు. నీటి కుళాయిలకు మీటర్లు పెట్టడం, వ్యవసాయ బోరులకు మీటర్లు పెట్టడం, విద్యుత్ చార్జీలు పెంచడం ఇవన్నీ బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడడం లేదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రజల మధ్య వివాదాలు పెట్టి మత్సత్వాన్ని రెచ్చగొట్టి బిజెపి తమ పబ్బం గడుపు కోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో మాత్రం వైసిపి, టిడిపి నేతలు వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఈ విధానాల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. ఈనెల 19 తేదీన అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని వాడవాడాలని నిర్వహించాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చంగయ్య, ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బకాయలు విడుదల చేయాలని, పని ప్రదేశంలో రక్షణ కల్పించాలని తదితర సమస్యలు పరిష్కారం కోసం 22న గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో ఉపాధి కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు కోరారు. శనివారం మండలంలోని యనమదల గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ కారణంగా తొలగించిన జాబ్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఉపాధి హామీ పథకం రక్షణ కోసం దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల గురించి ఉపాధి కూలీలకు ఆయన వివరించారు. మెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, మంచి నీళ్లకు పనిముట్లకు అలవెన్సులు పున రుద్ధరించాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వా లని, ఎన్ఎంఎంఎస్ యాప్ రద్దు చేయా లని, ఉపాధి హామీ వేతనాలను రూ.600 కు, పని దినాలు 200 రోజులకు పెం చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు హాజరు కావాలని ఆయన కోరారు.

యనమదలలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు, బి లక్ష్మణరావు

సత్తెనపల్లిలో బాణసంచా కాలుస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

పొన్నూరు, తెనాలిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు

కాంగ్రెస్ నేతల సంబరాలు

కర్నాటకలో బిజెపిపై కాంగ్రెస్ భారీ గెలుపు - జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం సంబరాలు చేసుకున్నారు. కేకు కోసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్ బాబు ఆధ్వర్యంలో హిందూ కళాశాల సెంటర్‌లో బాణాసంచా కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు. పార్టీ కార్యాల యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తానవలి, డిసిసి అధ్యక్షులు ఈశ్వరరావు, పార్టీ నాయకులు వణుకురి శ్రీనివాసరెడ్డి, ఉస్మాన్, పవన్ తేజ కేకును కోసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జవహర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కర్ణాటకతో మొదలయ్యిందని, రానున్న ఎన్నికల్లో దేశమంతా కూడా ఇదే రకంగా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధిస్తుందని, బిజెపి అరాచకాలకు ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధపడ్డారని అన్నారు. 2024 జరగబోవు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని యువజన కాంగ్రెస్ రాహుల్ గాంధీ కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీలు పగడాల ప్రసాద్, చార్లెస్ ప్రదీప్, లీగల్ సెల్ సభ్యులు జగదీష్, ఇమ్మడి వెంకట్, సుధీర్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-తెనాలి :కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంపై ఆ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పార్టీ కార్యాలయానికి నాయకులు చేరుకున్నారు పార్టీ శ్రేణులకు మిఠాయిలు పెంచారు. ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ కర్ణాటకతో పాటు భవిష్యత్తులో మరికొన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందన్నారు. సమావేశంలో పి నాగశూర్య శశిధరరావు, కె. బుల్లయ్య, పి.స్టీవెన్బాబు, శివకుమార్ పాల్గొన్నారు

ప్రజాశక్తి - తుళ్ళూరు : కర్ణాటకలో కాంగ్రెస్స్ పార్టీ గెలుపు పట్ల ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక తులసీ థియేటర్ సెంటరులో కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. .

ప్రజాశక్తి-మంగళగిరి : కాంగ్రెస్ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. **మంగళగిరి** : దేశంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తధ్యమని బిజెపిని ప్రజలు తరిమికొట్టడం ఖాయమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి

యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజ కవర్గ ఇంచార్జ్ తాయి సుధీర్ అన్నారు. బిజెపి విధానాల పట్ల విసుగు చెందిన ప్రజలు కర్ణాటకలో ఆ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని అన్నారు. ప్రజలు బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్య, నిరంకుశ విధానాల పట్ల విసుగు చెందారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయ్యాక జీఎస్టీ పేరుతో ప్రజల్ని దోపిడీకి గురి చేస్తున్నారని మరో ప్రక్క నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్ : స్తానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతలు సంబరాలు జరుపుకున్నారు . కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. రహదారిపై బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు . కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డి జ్ఞాన్ రాజ్ పాల్ , షేక్ జానీ ఖాజావలి , సీనియర్ నాయకులు అజీమ్ , చాంద్ భాష పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

సమన్వయము మరియు ఆత్మవిశ్వాసాలే కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుకు కారణమయ్యాయని, అన్ని వర్గాల ఐక్యతతో సాధించిన ఈ విజయం రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతుందని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు. కర్ణాటక విజయాన్ని పొన్నూరు కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూరపాటి సతీష్, తాడిశెట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 4651 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ వైవిఎస్‌బిజి పార్థసారధి ఆధ్వరంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న, రాజీపడదగిన కేసులు పరిష్కరించారు. సివిల్ 335, క్రిమినల్ కేసులు 4203, ప్రీలిటిగేషన్ 113, మొత్తం 4651 కేసులు పరిష్కరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయాధికారులకు, న్యాయవా దులకు, పోలీసు సిబ్బందికి, కక్షిదారులకు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.చంద్రమౌళీశ్వరి ధన్యవాదాలు తెలిపారు.

అనంతవరంలో పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామం అనంతవరంలో శనివారం పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. వేధింపులు, బెదిరింపులు ఆపాలని, పారిశుధ్య కార్మికుడు శేషయ్యను వెంటనే పనిలోకి తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఏప్రిల్ నెల జీతం వెంటనే చెల్లించాలని కోరారు. అనంతవరం, నెక్కల్లు కార్మికులు వారం రోజుల నుంచి విధులు మానేసి నిరసన తెలుపుతున్నా అధికారులు స్పందించక పోవడం శోచనీయమని రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి అన్నారు.

రూ.3400తో ఊటీ సమ్మర్ టూర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నుండి ఊటీకి స్పెషల్ సమ్మర్ లిటూర్ ప్యాకెజీ సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ యస్ కె అబ్దుల్ సలామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 20న సాయంత్రం 6 గంటలకు ఊటికీ సూపర్ లగ్జరీ, నాన్ ఎసీ పుష్‌బ్యాక్ బస్సు ఉన్న సర్వీసు గుంటూరులో బయలుదీరి, మే 21న ఉదయం 10 గంటలకు మైసూర్ చేరుతుందని, మైసూర్‌లోని మైసూర్ పాలస్, బందావన గార్డెన్స్ చూసుకొని, సాయంత్రం 4 గంటలకు మైసూర్‌లో బయలు దేరి రాత్రి 7 గంటలకు ఊటీ చేరుకుంటుందన్నారు. అదే రోజు రాత్రి అక్కడ బస చేసి, ఊటీలో వున్న రోజ్ గార్డెన్, టీ ఎస్టేట్, ఊటీ లేక్, బోటనికల్ గార్డెన్, ఇతర ముఖ్య ప్రదేశములు చూసుకొని మే 22న రాత్రి 7:30 గంటలకు ఊటీలో బయలుదేరి మే 23న ఉదయం 10 గంటలకు గుంటూరు చేరుతుందని అబ్దుల్ సలాం తెలియజేశారు. ఈ సర్వీస్‌కు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉందని, 97962 సర్వీస్ నెంబర్ ద్వారా ఆన్లైన్‌లో టికెట్స్ బుక్ చేసుకోవచ్చన్నారు. ఒక్కో టిక్కెట్ ధర రూ.3400లు మాత్రమేని, ఇతర సమాచారం కోసం 7382897459, 7382896403, 9959225421 నంబర్లలో సంప్రదించాలన్నారు.

టాస్ వేసి ఆటను ప్రారంభిస్తున్న నలబోతు అఖిల్

టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్లలో 'ముప్పాళ్ల ప్రీమియర్ లీగ్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్' స్థానిక ధనలక్ష్మి వ్యాయామ కళాశాల క్రీడా మైదానంలో శనివారం ప్రారంభమైంది. 25 జట్లు పాల్గొంటున్న టోర్నీలో మొదటి మ్యాచ్‌ను టాస్ వేసిన అఖిల్ ఓవర్సీస్ ఎమ్‌డి నలబోతు అఖిల్ ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.25,116, రెండవ బహుమతి రూ.20,116, మూడో బహుమతి రూ.15,116తోపాటు మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతులు ఉంటాయని నిర్వాహకులు జె.ప్రసన్న తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మీడియా కో-ఆర్డినేటర్ పి.వెంకట్రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, వరలక్ష్మి ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు ఎన్.అంజిరెడ్డి, దినేష్‌రెడ్డి, శివప్రసాద్, వై.శ్రీకాంత్, పి.ప్రసన్న, కె.బాజీ పాల్గొన్నారు.

టి బల్లకు దుండగుల నిప్పు

ప్రజాశక్తి - మాచర్ల

టీ బల్లను దుండగులు దహనం చేసిన పట్టనంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక వెంకటేశ్వర థియేటర్ సెంటర్లో టీ స్టాల్ నిర్వహిస్తున్న కామనబోయిన గంగులకు చెందిన టీ బల్లను శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. మంటలను గమనించిన స్థానికులు టీ స్టాల్ నిర్వాహకుడు గంగులకు ఫోన్ చేసి తెలపడంతో పాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారొచ్చి మంటలను అదుపు చేయడంతో పక్కనున్న దుకాణాలకు మంటలు అంటుకోకుండా నియంత్రించారు. ఇదిలా ఉండగా టీస్టాల్ నిర్వాహకుడు గంగులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డికి అనుచరుడు కావడం వల్లే ప్రత్యర్థులు ఇందుకు పాల్పడ్డారని టిడిపి నాయకులు మున్నా రాంబాబు ఆరోపించారు. బతుకుతెరువుపైనా దెబ్బ వేస్తారా? అని ప్రశ్నించారు. అయితే దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడానికి ఆసక్తిగా లేదని టిడిపి నాయకులు చెబుతున్నారు. అయినా తాము కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో ఆకతాయిలు ఇందుకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

నరసరావుపేటలో సమావేశమైన నాయకులు

విలేకర్లతో మాట్లాడుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

సమస్యలపై ఉద్యమ కార్యాచరణ

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - నరసరావుపేట

సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించడంతో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక అరండల్‌పేటలోని సంఘం కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని, ఇందుకు చట్టం చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీతాలివ్వాలని, 11వ పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలలో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. 12వ వేతన సవరణ, జిపిఎఫ్ సొమ్ములకు భద్రత, ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ను సమావేశ పరిచి పరిష్కరించాలని కోరారు. ఈ అంశాలపై 22 నుండి ఉద్యమ కార్యాచరణ ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రతి తాలూకాలో ఉద్యోగులు నిరాహార దీక్షలు చేపడతారని, జూన్‌లో కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇస్తామని, ప్రతి వారం ఉద్యోగుల కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని వివరించారు.

అధికారులతో పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - నరసరావుపేట

పేదలందరికీ ఇళ్లు, గ్రామోదయం, నగరోదయం, మిషన్ శోభాకృత్ కార్యక్రమాలపై పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి అధికారులతో శనివారం సమీక్షించారు. గురువారం రాత్రి పల్లె నిద్ర, బడి నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎఇలు ఎలా నిర్వహించారని, నాడు-నేడు పనులపై ఆరా తీశారు. రాత్రి బసలో గుర్తించిన సమస్యలు బడిలో మరుగుదొడ్ల శుభ్రత పై వివరాలు అడిగారు. గ్రామోదయం కార్యక్రమం, ట్రాన్స్ సాక్ట్ వాక్ నిర్వహణ, రక్తహీనత ఉన్నవారిని, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి తగిన సూచనలు ఇచ్చారా? అని అడిగారు. ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్న తీరు, గుర్తించిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. 'వుయ్ లవ్ రీడింగ్' కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ బాధ్యత వహించాలని చెప్పారు. జగన్న కాలనీల్లో విద్యుత్తు పనులు, నిర్మాణాల వేగవంతంపైనా వివరాలడిగి పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి వేణుగోపాలరావు, జిల్లా అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ ఓబుల నాయుడు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి పద్మశ్రీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అరుణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, గురజాల ఆర్‌డిఒ అద్దయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రేపు నవోదయం

ఎస్సీ, ఎస్టీల విద్య, ఉపాధి, సాధికారత, అభ్యున్నతి కోసం కలెక్టరేట్‌లో ప్రతినెల 14న నిర్వహించే నవోదయం కార్యక్రమాన్ని ఈనెల 15న సోమవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోవాలి

గర్భిణులతో మాట్లాడుతున్న డాక్టర్ యాస్మిన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఫ్యామిలీ డాక్టర్ సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు రాష్ట్ర నోడల్ అధికారిణి డాక్టర్ యాస్మిన్ సూచించారు. మండలంలోని ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆమె శనివారం తనిఖీ చేశారు. అనంతరం వెల్‌నెస్ కేంద్రంలో పరిశీలించి అక్కడ అందుతున్న సేవలు, రక్త పరీక్ష కిట్లు గురించి వాకబు చేశారు. గర్భిణులను పరీక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.మహాలక్ష్మమ్మ, డాక్టర్ అనూష, హెల్త్ విజిటర్ వరలక్ష్మి, సూపర్‌వైజర్ పి.మణిరావు, నటరాజ్, నవీన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బర్మా నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని రుద్రవరంలో ఇంటిఇంటికి ఫ్యామిలీ వైద్యం కార్యక్రమం శనివారం నిర్వహించారు. లెప్రసీ అడిషనల్ డైరెక్టర్, జిల్లా నోడల్ ఆఫీసర్ జె.యాస్మిన్ పాల్గొని స్థానిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బిపి, షుగర్ పేషెంట్లకు అందిస్తున్న వైద్యంపై ఆరాతీశారు. మాతా శిశుసంరక్షణ, కుటుంబ నియంత్రణ సేవలు, టీకాలు, పారిశుధ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను నూరు శాతం చేరాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డి.నవ్య, కె.చైతన్య, పీటర్ డామియెన్, వైద్య సిబ్బంది దివ్యకీర్తి, పద్మ, రవిచంద్ర, నజీరున్నిసా, రాణి, రవితేజ, జలీల్‌ఖాన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని సంతగుడిపాడు జెడ్‌పి పాఠశాలలో 2001-02లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. చాలా కాలం తర్వాత తమ తోటి విద్యార్థులను, పాఠశాల ప్రాంగణాన్ని చూసి సంబరపడ్డారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెసుకుని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి తాము ఎదగడానికి దోహదపడిన ఉపాధ్యాయులు సరళ టీచర్, మురళీధర్, పుల్లయ్య, వెంకటకోటయ్య, కల్లూరు శ్రీనివాసరావును సన్మానించారు.

యువగళానికి సంఘీభావంగా రేపు పాదయాత్రలు

ప్రజాశక్తి - వినుకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 15వ తేదీ నాటికి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం సంఘీభావ పాదయాత్ర చేస్తామని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు టిడిపి శ్రేణులతో స్థానిక గెస్ట్‌హౌస్‌లో శనివారం ఆయన సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో సంఘీభావంగా ఏడు కిలోమీటర్ల పాదయాత్ర ఉంటుందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి శ్రేణులు తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎల్.వెంకటరావు, ఎం.ఆంజనేయులు, జి.సాంబశివరావు, ఎం.మురళీకృష్ణ, యాదవ్, ఆయుబ్ ఖాన్, షమీంఖాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కుట్రలను ఛేదిస్తూ లోకేశ్ 1200 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారని చెప్పారు. ఈ యాత్రకు సంఘాభావంగా పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి ప్రదర్శనగా ఇక్కుర్తి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి శ్రేణులు తరలిరావాలన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు, నాయకులు వి.నాగేశ్వరరావు, రామారావు, రామిరెడ్డి, బ్రహ్మయ్య, ఎలమంద, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

అచ్చంపేట మండలం వేల్పూరు నుండి క్రోసూరు వరకు నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ కోరారు. నియోజకవర్గంలోని 5 మండలాల టిడిపి అధ్యక్షులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. వేల్పూరులోని ఎన్టీఆర్ విగ్రహం నుండి క్రోసూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ యాత్ర ఉంటుందని, అన్ని గ్రామాల నుండి శ్రేణులు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎన్.లక్ష్మీనారాయణ, ఎ.రమేష్, ఎం.విష్ణు, ఎన్.ఆశీర్వాదం, షేక్ బాషా పాల్గొన్నారు.

అత్తలూరులో నేడు గోశాల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని అత్తలూరులోని నూతలపాటివారి పాలెంలో ఏర్పాటు సేంద్రియ వ్యవసాయ రైతు సమాఖ్య వారి దేశీయ ఆవుల, అభివద్ధి కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ నూతలపాటి సురేంద్రబాబు శనివారం తెలిపారు. ముఖ్యఅతిథులుగా నాబార్డ్ మాజీ చైర్మన్ డాక్టర్ చింతల గోవిందరాజులు, ఆయన భార్య, నాబార్డ్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల హాజరవుతారని చెప్పారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో రైతులంతా పాల్గొనాలని కోరారు.

స్థానిక రైతులతో కలిసి 2018లో సేంద్రియ వ్యవసాయ రైతు సమాఖ్యను ఏర్పాటు చేశామని, సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం కోసం 50 దేశీయ ఆవులతో గోశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రీయ పశుసంవర్ధక శాఖ నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా సేంద్రియ రైతుల సమాఖ్యకు 200 దేశీయ ఆవుల అభివృద్ధి మరియు ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారని తెలిపారు.

సుందరయ్యకాలనీలో మౌలిక వసతులు కల్పించండి

సుందరయ్యకాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం బృందం సభ్యులు

ప్రజాశక్తి-పెదకాకాని

స్థానిక సుందరయ్యకాలనీలో శనివారం సిపిఎం బృందం పర్యటించింది ఈ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ చెరువు కట్ట నిర్మాణం చేయాలని కోరింది. ఇక్కడ మౌలిక వసతులు లేవని, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వ లేదని సిపిఎం బృందానికి స్థానికులు చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజీ మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో నిరుపేదలు గత పదిహేనేళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, మౌలిక వసతులు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా సైడ్ అడ్డరోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, అడ్డరోడ్లకు కాల్వగట్లు ఏర్పాటు చేయాలని, వర్షం కురిసినప్పుడు కాలనీలో నీళ్ల రాకుండా చెరువుకట్టను ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేయాలని, ఇక్కడ నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

మండలంలో ఇండ్ల స్థలాలు లేని రెండువేల మంది పేదలను గతంలో లబ్ధిదారులుగా ప్రకటించారని, ఆ జాబితా నుంచి కొన్ని పేర్లు తొలగించారని, అర్హులైన పేదలందరికీ స్థలాలు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, బురదగుంట సాంబయ్య, నాగమణి, నాగేశ్వరావు, రేఖ వెంకటరమణ పాల్గొన్నారు.

ఫుట్ బ్రిడ్జికి మరమ్మతుల కోసం వినతి

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగక ముందే శిథిలావస్థలో ఉన్న ఫుట్ బ్రిడ్జికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు జలవనరుల శాఖ ఏఈఈ వనితకు అర్జీని ఇచ్చారు. అంతకుముందు కృష్ణ,పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్‌పై కొత్తలాకుల వద్ద ఉన్న ఫుట బ్రిడ్జిని పరిశీలించారు. గతంలో నిర్మించిన ఈ బ్రిడ్జికి ఇరుపక్కల ఉన్న దిమ్మెలు, ఇనుప గొట్టాలు ఊడిపోయాయని, ఈ బ్రిడ్జిపై నుంచి ప్రతిరోజు వందల సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, ప్రజలు వెళుతుంటారని వెంటనే మరమ్మతులు నిర్వహించాలని లేని పక్షంలో కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించని పక్షంలో ఎంపి నిధుల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు శాఖ అధి కారులకు అందిస్తామని వెంటనే మరమ్మతులు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి మాట్లా డుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాయమాటలు చెప్పడం తప్ప ఆచరణలో చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ ఫుట్ బ్రిడ్జికి మర మ్మతులు వెంటనే చేపట్టాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత మాట్లాడుతూ రోడ్డుపై పడిన గుంతలు పూడ్చ టానికి నాలుగేళ్లు పట్టిందని, నాణ్యతా లోపం కారణంగా ఒక్క వర్షానికే రాళ్లు బయట పడ్డాయని విమర్శించారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి నందం అబద్దయ్య మాట్లాడుతూ తాత్కాలిక మరమ్మతులు చేసి, రంగులు పూసి కప్పిపుచ్చుతున్నారని, పెరిగిన రద్దీ దృష్ట్యా వంతెన సరిపోవడం లేదని, వెడల్పు చేయాలని సూచించారు. పార్టీ నుండి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తామని, ప్రజలకు నష్టం కలుగకుండా అసౌకర్యం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వి.సుధాకర్, షేక్ జలాలుద్దీన్, టి.అశోక్, నాగరాజు, ఎస్‌కె బాషా, కె.దేవదాసు, వి.శ్రీనివాసరావు, పి.హర్ష సయ్యద్ కరీముల్లా పాల్గొన్నారు.

పండుగలు, పబ్బాలకూ పని చేస్తున్నాం

రాష్ట్ర స్థాయి వర్కు షాప్‌లో ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శుల ఆవేదన

మాట్లాడుతున్న గౌరవాధ్యక్షులు కె.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

స్థానిక డోలాస్‌నగర్‌లోని రాష్ట్ర ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వార్డు సచివాలయం శానిటేషన్,ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శుల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.వెంకట రామిరెడ్డి మాటాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కార్యదర్శుల దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేయాల్సి వస్తోందని, సమయపాలన లేకుండా తాము విధులు నిర్వర్తించాల్సి వస్తోందని చెప్పారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విధి నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెత్త పన్ను తమతో కాకుండా ఏజెన్సీల ద్వారా వసూలు చేసేలా చూడాలని, పండుగలు, పబ్బాలు లేకుండా పని చేయాల్సి వస్తోందని వాపోయారు. మున్సిపాలిటీ శానిటరీ మేస్త్రీలు కొంతమంది ఆ విధుల నుంచి తమను విముక్తి చేసి తమ చదువుకు తగిన ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వెంకటరామిరెడ్డి హామీయిచ్చారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాల యాల రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి.అంకమ్మరావు, ఉద్యోగుల అసోసియేషన్ జాయింట్ సెక్రటరి బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

కష్టకాలంలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదు కోవాలే తప్ప, మోసపూరిత వాగ్దానాలతో వారిని నష్ట పరిచే ప్రభుత్వ విధానం సబబు కాదని జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక ఐతానగర్ గోలీ డొంక ప్రాంతంలో శనివారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భం గా మనోహర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు, అగ్రి కల్చర్ మిషన్ వంటి మోసపూరిత విధానాలతో రైతులను ప్రభుత్వం మభ్యపెడుతోందని, కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. వ్యవసాయ శాఖాధికారులతో పంట నష్టం అంచనా వేయించాలని, తక్షణమే ప్రతి రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రాజకీయ పొత్తులపై మాట్లాడుతూ పొత్తులు రాష్ట్ర భవిష్యత్ కోసమేనని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాల వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

కాగితాలతో అద్భుతాలు

సమ్మర్ క్యాంప్‌లో బాలలకు శిక్షణ

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

చిత్తు కాగితాల తో చిన్నారుల అద్భుతాలు... కొబ్బరి ఆకులతో ఆకృతులు కాజా గ్రామంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ లో బాలల ప్రతిభకు తార్కాణం. మండలం లోని కాజాలో ఐద్వా, బాలల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గత 5 రోజుల నుండి వేసవి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శిక్షణకు విశేష స్పందన లభిస్తోంది. ఈ శిక్షణకు హాజరవుతున్న చిన్నారులు అత్యుత్తమ ప్రతిభ ను చూపుతున్నారు. ఉపాధ్యాయులు, శిక్షకులు ఇచ్చే శిక్షణ ను పొందుతూ వారిలోని నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. దీంతో ఆ చిన్నారులు అద్భుతమైన కళాకృతుల తయారీలో నిమగ్నమయ్యారు. చిత్తు పేపర్లతో పూలు తయారీ, బట్టలు నిర్మాణ శైలిలో పేపర్ ఓరిగామి చేస్తున్నారు. అంతే కాకుండా ఈ శిక్షణ లో టేబుల్స్ ట్రిక్స్ ను కూడా నేర్పిస్తున్నారు. కొబ్బరి ఆకులతో చిలకలు, ఫిష్ వంటి ఆకృతులను నేర్పిస్తున్నారు. మ్యాజిక్ షోలను శాస్త్రీయ పద్ధతి లో వివరిస్తూ శిక్షణ ఇస్తున్నారు. డ్రాయింగ్ లో కూడా చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. కోలాటం, డాన్స్, పాటలు వంటి వాటిల్లో కూడా శిక్షణ ఇస్తుండటంతో చిన్నారుల నుండి విశేష

స్పందన లభిస్తోంది. ప్రతిభ చూపిన వారికి ప్రత్యేక బహుమతులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో చిన్నారులు మరింత శ్రద్ధతో శిక్షణ పొందుతున్నారు. వీటితోపాటు కంప్యూటర్ శిక్షణ కూడా అందిస్తున్నారు. శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ అందించడం జరుగుతోందని ఉపాధ్యాయులు వల్లభాపురం ప్రసాద్ తెలిపారు. పిల్లలకు శిక్షణలో సౌమ్య వల్లభాపురం, సింహాద్రి సినిమా హేమ వివిధ అంశాలలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పర్యవేక్షకులుగా మహిళా సంఘం మండల కార్యదర్శి ఎస్. విజయ లక్ష్మి, గ్రామ కార్యదర్శి ఎ.విజయలక్ష్మి, బి.కోటేశ్వరి, బాలల సంఘం కార్యదర్శి బి చరణ్ తేజ్ అధ్యక్షులు వై చరిత శ్రీ, నవదీప్ శ్రావణి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

హజ్ యాత్ర విషయంలోనూ రాజకీయం తగదు

ప్రజాశక్తి-దుగ్గిరాల

ముస్లింల హజ్ యాత్ర టికెట్ ధరల విషయంలోను ప్రతిపక్ష నేతల రాజకీయం తగదని వైసిపి మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శనివారం స్థానిక ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ, హజ్ యాత్ర టికెట్ ధరలను రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్టుగా ప్రతిపక్ష నేతలు మాట్లాడటం విడూరంగా ఉందని అన్నారు. హజ్ యాత్రకు ధరలు నిర్ణయించేది సెంట్రల్ హజ్ కమిటీ అని ఇందులో రాష్ట్ర కమిటీకి కాని, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. హజ్ యాత్ర టికెట్ ధరల తగ్గింపు విషయంలో కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిందని అన్నారు. కేంద్రం తగ్గించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే ఆ మొత్తాన్ని భరిస్తుందని ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాష ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.సమా వేశంలో మైనార్టీ నేతలు షేక్ జానీ, షేక్ రషీద్, షేక్ హుసేన్, పఠాన్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీచట్టంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-మంగళగిరి

సత్వర న్యాయం లోక్ అదాలత్ లక్ష్యం అని సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజు అన్నారు. స్థానిక కోర్టుల పరిధిలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టంపై అవగాహన కల్పించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ కార్య క్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.ప్రత్యూష, మంగళగిరి బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసులు పాల్గొన్నారు.

లూథరన్ నూతన దేవాలయం ప్రతిష్ట

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం తూర్పు గుంటూరు సినడ్ ఆధ్వర్యంలో చింతలపూడి ప్రజల సహకారంతో నిర్మించిన నూతన దేవాలయం ప్రతిష్టా కార్యక్రమం శనివారం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎఇఎల్ సి మోటరేటర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ కె. ఫ్రెడ్రిక్ పరదేశి బాబు చర్చి నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల పైచిలుకు వ్యయంతో చర్చి నూతన భవన నిర్మాణం ఆరేళ్ల పాటు జరిగిందని చెప్పారు. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న చర్చి ప్రారంభోత్సవం మూడు రోజులుగా ప్రత్యేక ప్రార్థనలతో సాగి శనివారం ప్రతిష్ట ప్రారంభోత్సవం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు ప్రత్యేక సన్మానం జరిగింది. గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలతో నిర్వహించిన కోలాటం,ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఉన్నత లక్ష్యాలతో ఉత్తమ స్థానం

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

10లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ

అభినందన సభలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి-నరసరావుపేట

విద్యా, వినయం, క్రమశిక్షణ కలిగి ఉన్న ప్రతి వ్యక్తి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శనివారం నరసరావుపేట కలెక్టరేట్ ఆవరణలో పల్నాడు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 2022 -23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థుల అభినందన సభను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్న బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య దశనుంచే పుస్తక పఠనంతో పాటు తరగతి పాఠ్య పుస్తకాలపై పూర్తిస్థాయి అవగాహనను

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా జెసి ఎ శ్యామ్

పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమాజంపై అవగాహన, తల్లిదండ్రుల పట్ల ప్రేమ, పెద్దలపై గౌరవం, స్నేహితుల పట్ల నమ్మకం, ఉన్నత చదువులపై అభిలాషను ప్రతి ఒక్కరూ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలపై బాధ్యతను పెంచుకొని, సమాజానికి సేవ చేసే అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు, సమాజంలో జరుగుతున్న ప్రతి అంశంపై విద్యార్థులు అవగాహన పెంచుకొని, భవిష్యత్ తరానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఎపిజె అబ్దుల్ కలామ్ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాధారణ జీవన విధానం నుండి వచ్చి, క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదివి, రాష్ట్రపతిగా ఎదిగిన తీరు ప్రతి ఒక్కరూ గర్వించదగిన అంశం అన్నారు. అటువంటి మహనీయులు పుట్టిన భారత దేశంలో అంది వస్తున్న అవకాశాలను వినియోగించుకొని, విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని,



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి కలెక్టర్ అభినందన

జీవితాలను సార్థకం చేసుకొని, సమాజానికి సేవ చేయాలని పిలుపు నిచ్చారు. చదువు అనేది బట్టీ పట్టకుండా, సమాజంపై అవగాహన పెంచుకొని, చదువుతున్న పుస్తకాలపై మక్కువ పెంచుకొని, ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సొంతం అవుతుందన్నారు. పోటీ ప్రపంచంలో ప్రాథమిక విద్యా స్థాయి నుంచి 10వ తరగతి వరకు ఒకే రహదారి ఉంటే, ఆ తర్వాత ఎంచుకున్న ఉన్నత విద్య అనే రహదారుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు వక్తలు స్ఫూర్తిదాయక ప్రసంగంతో పల్నాడు జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులను ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రం, భారత మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే. అబ్దుల్ కలామ్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి వినాయకం, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, జిల్లా అభివృద్ధి అధికారిణి మహాలక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుండి కెఎల్‌యులో న్యాయవాదులకు శిక్షణా తరగతులు

హాజరుకానున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయం లో ఆదివారం జరిగే ఒక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరవుతారని కెఎల్ న్యాయ కళాశాల విభాగాధిపతి విజయ సుధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 14వ తేదీ నుండి 16 వరకు మూడు రోజులు న్యాయవాదులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. 14న ఆదివారం నాడు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రారంభిస్తారని ఆమె పేర్కొన్నారు. గౌరవ అతిథిగా కెఎల్ఈఎఫ్ విశ్వవిద్యాలయ ఛైర్మన్, చాన్సలర్ కోనేరు సత్యనారాయణ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమం ప్రధాన లక్ష్యం న్యాయవాదులు వారి వృత్తిపరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను వివిధ న్యాయస్థానాల ముందు హాజరు పరిచేలా చేయడం, న్యాయ శాస్త్ర విద్యార్థులకు పాఠ్య ప్రణాళికలో సివిల్, క్రిమినల్ సైడ్ మరియు ప్రొసీజర్ లాస్‌పై వివిధ న్యాయ శాస్త్ర పాఠ్యాంశాల ప్రాథమిక భావనలను నివృత్తి చేసే విధంగా ఉపన్యాసాలు, ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, విద్యావేత్తలు, ఇతర ప్రముఖ వక్తల ఉపన్యాసాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్.ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు, ఏటి అగ్రహారంలోని ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 3వ తరగతి నుండి 9వ తరగతి వరకూ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి.బాబు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న 124 సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఈనెల 30వ తేదీలోగా నేరుగా ఏటి అగ్రహారం 13వ లైనులోని గురుకుల పాఠశాలలో దరఖాస్తులు అందచేయాలని అన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాల యంలో జూన్ 10వ తేదీన లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుంద న్నారు. ఎస్టీ, ఎస్సీ, బీసి, ఇతర కులాలకు సంబంధించి నిర్దేశిత రిజర్వేషన్ ప్రకారం సీట్లు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాతృదినోత్సవం సందర్భంగా..

అమ్మా! నీకు అభివందనం !!

మోస్తావు శిశువును నవమాసాలు
భరిస్తావు ఆనందంగా గర్భస్థశిశువు అల్లరిని
మధిస్తావు జీవన వేద సారాన్ని
నీ ప్రసవ వేదనగా...
పరితపిస్తావు .. ప్రాణం పోసిన
రూపాన్ని కాంచాలని ..
శిల్పాన్ని చెక్కిన శిల్పిలా
అందుకే నీవు 'అపరబ్రహ్మవి'
అందిస్తావు నీ రక్తాన్ని పాలగా
తీరుస్తావు బిడ్డ ఆకల్ని అలవోకగా
తొలగిస్తావు బిడ్డ మలమూత్రాదులను ప్రేమగా
నిశ్చింత పొందుతావు లాలపోసి,
జోలపాడి నిద్రిస్తున్న బిడ్డను చూసి
మరిపిస్తావు మారాం చేసే బిడ్డకు
చందమామ కథలు చెప్పి
తినిపిస్తావు గోరుముద్దల్ని కొసరి కొసరి
తల్లడిల్లి పోతావు బిడ్డ తప్పటడుగులు వేస్తే..
ఇంత చేసిన నువ్వు అలమటిస్తావు
నీ అవసానదశలో ...
జీవతాన్ని పంచియిచ్చిన నువ్వే
పట్టెడన్నం కోసం
రోదిస్తావు నిశ్శబ్దంగా
నువ్వంటే నువ్వని నీకోసం
వంతులు వేసుకుంటున్న నీ బిడ్డల్ని చూసి
బిడ్డల నిరాదరణ
బాధిస్తుంటే, మరణించ లేక
జీవిస్తున్నావు ఓ జీవశ్చవంలా !
మనుషులు యంత్రాలు గా మారిన
ఈ యాంత్రిక యుగంలో
వృద్ధాశ్రమాల పాలవుతున్నావు నీవు
సాగిపోతున్నారు నీ కన్నీటి కాల్వపై
'స్వార్థపుతెప్ప' వేసుకుని అవలీలగా !
కారే నీ కన్నీటిని మందహాసంగా
జన్మనిస్తావు మరో బిడ్డకు
హత్తుకుంటావు గుండె కు ఆర్తిగా!
అందుకే నే నంటాను పదే పదే
అమ్మా! నీకు అభివందన
మని !!

చుండూరు శేషమాంబ
99128 92842

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో జెసి రాజకుమారి తదితరులు

సిబిఎస్ఇ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : సిబిఎస్ఇ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని సంస్థ ఏజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య తెలియజేశారు. ఈ ఫలితాల్లో పైలా ప్రదీప్ 500 మార్కులకుగాను 486, చిన్నం శ్రీహర్ష 485 మార్కులు, నూతలపాటి నిహార్ 483 మార్కులు సాధించారన్నారు. మొత్తంమీద 450 మార్కులకుపైగా 17 మంది, 400 మార్కులకు పైగా 54 మంది, వందశాతం ఉత్తీర్ణతతో 139 మంది ఉతీర్ణులయ్యారని అన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, ఏజిఎం అంజయ్య, ప్రిన్సిపాల్ నర్మద, డీన్ శ్రీనివాస్, సివిల్ ఇన్‌ఛార్జి వెంకటేష్, కోఆర్డినేటర్ గోవర్ధన్, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భీమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మయ్య, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.గోవిందరాజులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. జిసిఆర్ఎస్ఎన్ రాజు ఎన్నికల అధికారిగా, గోవిందరాజులు ఎన్నికల పరిశీలకుగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో గౌరవాధ్యక్షులు కె.గోవిందరాజులు, వి.లక్ష్మయ్య, అధ్యక్షులుగా జి.రత్నకుమార్, కార్యదర్శిగా ఎన.రాజేష్‌ప్రభుకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా కె.భీమిరెడ్డి, కెటిఆర్ఎస్ఎన్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బి.మోహన్, బిఎల్ఎన్ ప్రకాష్, వి.అప్పారావు, కె.రమేష్‌కుమార్, ఉప కార్యదర్శిగా ఎస్.కె.మాబాషా, ఉప కార్యదర్శిగా వి.సునీత, ఉప కార్యదర్శిగా కె.ప్రతాప్, కోశాధికారిగా ఎ.రామకృష్ణ ఎన్నికయ్యారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

రైతులను ముంచిన ఆకాల వర్షాలు

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాలో గత ఏడాది ఖరీఫ్, ఈ ఏడాది రబీ సీజన్లలో రైతులను కష్టాలు వెంటాడాయి. తుపాన్లు, అధిక వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. సేద్యం గాలిలో దీపంలా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు కురిసిన వర్షాలకు వరి, మిర్చి, జొన్న, మొక్కజొన్న, మినుము, శనగ, పసుపు, అరటి, కూరగాయల పంటలకు అపార నష్టం జరిగింది. వరి, మిర్చి, జొన్న, మొక్కజొన్న పంటలు కోసి కల్లాల్లో ఆరబోసిన తరుణంలో కురిసిన భారీ వర్షాలతో అన్ని ఉత్పత్తులు వర్షార్పణం అయ్యాయి. నిబంధనల ప్రకారం పంటలు కోసిన తరువాత నష్టం జరిగితే పరిహారం రాదని, పంటలు కోయకుండా పొలంలో ఉండి వర్షాలకు మునిగిపోతేనే పరిహారం వస్తుందని అధికారులు చెబుతు న్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి,పసుపు, ఉద్యానపంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చిని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడ్డారు. పల్నాడు జిల్లాలో కోయకుండా ఉంచి వరి పంట 2వేల ఎకరాల్లోనే నష్టం జరిగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కోయకుండా ఉన్న మొక్కజొన్న ఐదువేల ఎకరాల వరకు నష్టం జరిగింది. మూడు వేల ఎకరాల్లో జొన్న పంటకు నష్టం జరిగిందని అంచనావేస్తున్నారు. పంటలు కోసిన తరువాత వర్షాలకు నష్టం జరిగినా పరిహారం దక్కె అవకాశం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. కోసిన పంటలకు సంబంధించి జరిగిన నష్టంపై ప్రత్యేకంగా వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని అధికారులు తెలిపారు. రెండు జిల్లాల పరిధిలో మిర్చి చివరి కోతల సమయంలో తీవ్ర నష్టం జరిగింది. ఆలస్యంగా సాగు చేసిన ప్రాంతాల్లో పంట తడిసిపోయి కాయ, పూత దెబ్బతింది. గుంటూరు జిల్లాలో రబీలో 23వేల ఎకరాల్లో జొన్న, 60 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 82వేల ఎకరాల్లో ముతకధాన్యాలు, శనగ 18 వేల ఎకరాల్లో, పెసర 20 వేల ఎకరాల్లో, మినుము 11 వేల ఎకరాల్లో వేశారు. అకాల వర్షాలవల్ల అపార నష్టం జరిగిందని రైతులు వాపోతుండగా ఎక్కువ రోజులు వర్షాలు కురవడం, మోచా తుపాను ప్రభావం తగ్గిన తరువాత నష్టం అంచనాలు తయారు చేస్తామని ప్రకటించడం వల్ల పూర్తి స్థాయిలో రైతులకు మేలు జరిగే అవకాశంలేకుండా పోయింది. పొలాల్లో ఆరబోసిన రైతులు ఉత్పత్తు లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వర్షాలకు తడిసిన పంటలను అలా వదిలివేసినా నష్టం అంచనాలు రూపొం దించి ఎంత వరకు పరిహారం ఇస్తారన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. పల్నాడు జిల్లాలో వరి 50వేల ఎకరాలు, మొక్కజొన్న 34 వేలు, ముతక ధాన్యాలు 30 వేల ఎకరాలు, శనగ 19 వేల ఎకరాలలో సాగు చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేయగా నాల్గో విడత కోసిన మిర్చి కల్లాల్లో ఆరబోసి ఉంచగా వర్షాలకు తడిసి నష్టం వాటిల్లింది. అలాగే ఆలస్యంగా సాగు చేసిన ప్రాంతాల్లో నాల్గోవిడత కోత పూర్తి కాకుండానే పంటకు నష్టం జరుగుతోంది. కోసి కల్లాల్లో ఆరబోసిన పంటలకు జరిగిన నష్టంపై కూడా ప్రభుత్వం సమీక్షించి పరిహారం ఇస్తే రైతులు కొంత వరకు కోలుకుంటారు.లేదంటే అతి తక్కువ మందికే పరిహారం అందే అవకాశం ఉంది.

(ఎ.వి.డి.శర్మ)